# యేసు వినయంతో సేవచేయడం ద్వారా నాయకులకు శిక్షణనిచ్చాడు

**ప్రార్థన :** "ప్రియమైన దేవా! పిల్లలు ఇతరులకు వినయంతో సేవచేయడానికి సహాయం చేయండి. యేసు తన శిష్యులకు మాదిరిగా ఉండడానికి వారి కాళ్ళుకడిగినట్టుగా వారు కూడ వినయంగా ఉండడానికి సహాయం చేయండి"

పిల్లల వయసులు మరియు వారి అవసరాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

ఒక పెద్ద బిడ్డ లేదా టీచర్ **యోహాను 13:1–17**లో నుండి యేసు తన శిష్యులకు ఇతరులకు సేవచేసేవిషయంలో ఎలా శిక్షణనిచ్చాడో వివరించే కథ చెప్పాలి లేదా చదివి వినిపించాలి.

**వివరించండి :**

- యేసు స్వయంగా తానే మాదిరిగా ఉంటూ శిష్యులకు శిక్షణ నిచ్చాడు.
- యేసు తన శిష్యులకు ఒక నమ్రతగల సేవకునిగా పరిచర్యచేస్తూ ఇతరులకు ఎలా సేవచేయాలో వారికి నేర్పించాడు.

**ఈ క్రింది ప్రశ్నలడగండి :** *(ప్రతి ప్రశ్న తర్వాత జవాబు సూచించబడింది)*

- యేసు తన శిష్యులను ఎంత కాలం ప్రేమించాడు? *(యోహాను 13:1)*
- యేసు తన శిష్యులకు ఎలా సేవ చేశాడు? *(5వ వచనం)*
- యూదా త్వరలో తనకు ద్రోహం చేయబోతున్నాడని యేసుకు తెలుసా? *(11వ వచనం)*
- నాయకులు నమ్రతతో ఒకరికొకరు సేవచేసుకొనేలా యేసు తన శిష్యులకు ఏ విధానంలో శిక్షణనిచ్చాడు? *(15వ వచనం)*
- మనం ఇతరులకు వినయంతో సేవచేసినట్లైతే దేవుడు మన కొరకు ఏంచేస్తాడు? *(17వ వచనం)*



యేసు శిష్యుల పాదాలను కడిగిన కథను నాటికగా ప్రదర్శించండి (యోహాను 13:1–17) ఆరాధనను నడిపించే నాయకునితో కలిసి పిల్లలు ఈ నాటికను ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి. నాటికను సిద్ధపర్చడానికి పిల్లలకు సహాయపడుతూ మీ బోధనాసమయాన్ని వారితో గడపండి. కథలోని అన్ని భాగాలు ప్రదిర్శంచనవసరంలేదు పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు సహాయపడేలా చూడండి.

- పెద్ద పిల్లలు లేదా పెద్దవారు **యేసు, పేతురు** మరియు కథకుని పాత్రలు ధరించాలి.
- చిన్న పిల్లలు పేతురు, యూదా మరియు శిష్యుల పాత్రలు ధరించాలి.

**కథకుడు :** యోహాను 13:1–7 నుండి యేసు శిష్యుల పాదాలు కడిగిన కథలోని మొదటి భాగం చెప్పాలి. తర్వాత "యేసు ఏమంటున్నాడో వినండి" అనాలి.

**యేసు :** లేచి నిలబడి, తువాలు నడుముకు కట్టుకోవాలి.తర్వాత పేతురు ముందు మోకాళ్ళాని "నేను మిమ్ములందరినీ ఎంతగానో ప్రేమిస్తున్నాను త్వరలో నేను ఈ లోకాన్ని విడిచి పరలోకంలోని నా తండ్రీ వద్దకు వెళ్ళబోతున్నాను" అనాలి.

**శిష్యులు :** ఒక్కొక్కరు ఒకమాట ఇల అనాలి. "వద్దు" "నీవు మమ్మల్ని వదలి వెళ్ళలేవు" "నీవు పోవద్దు"

**యేసు :** "ఇప్పుడు నేను మీకొక విషయం నేర్పించబోతున్నాను" అంటూ పేతురు కాళ్ళు కడగాలి.

**శిష్యులు :** "యేసు ఒక సేవకునిలా మన పాదాలెందుకు కడుగుతున్నాడు?" "ఆయన మన బోధకుడు" "మన సేవకుడు కాదు" ఆయనిలా చేయకూడదు"

**కథకుడు :** పేతురేమంటున్నాడో వినండి.

**పేతురు :** "బోధకుడా ఆపు, నీవెందుకు నా పాదాలు కడుగుతున్నావు?" నీవు నా యజమానివి, బోధకుడవు.

**యేసు :** నేను ప్రేమించే వారందరికీ సేవచేస్తాను. మిమ్మల్ని శుభ్రపర్చడానికి అవకాశమివ్వండి.

**కథకుడు :** "యోహాను 13:8–17 నుండి కథలోని రెండవ భాగం చెప్పాలి. తర్వాత మళ్ళీ పేతురు ఏమంటున్నాడో వినండి" అనాలి.

**పేతురు :** ఆలాగైతే నా చేతులు, నా తల కూడ కడుగు.

**యేసు :** "లేదు నీకేది అవసరమో నేనది చేశాను. అయినా మీలో అందరూ పవిత్రులు కాదు. మీలో ఒకరి హృదయం పవిత్రంగా లేదు"

**శిష్యులు :** గట్టిగా "ఆయన ఎవరినుద్దేశించి అన్నాడు? ఎవరి హృదయం పవిత్రంగా లేదు?

**కథకుడు :** యూదా తన హృదయంలో ఏమాలోచిస్తున్నాడో వినండి.

**యూదా :** "నేనను కొన్నట్టుగా యేసు రోమా సామ్రాజ్యపు బంధకాల నుండి మనలను విడిపించడంలేదు. నేనాయనను ఆయన శత్రువులకే అమ్మేస్తాను" (అంటూ వెళ్ళిపోవాలి)

**యేసు :** నేను మీ బోధకున్ని మరియు ప్రభువును, కాని నేను మీ పాదాలు ఒక సేవకునిలా కడిగాను. మీరు కూడ ఒకరికొకరు అలాగే సేవచేయాలి. అప్పుడు నేను మిమ్మల్ని ఆశీర్వదిస్తాను.


**పేతురు :** నీ మంచి మాదిరి ద్వారా నీవు మాకు ఎంతో బాగా బోధించావు. మేమెన్నడూ ఇది మర్చిపోలేము.

**కథకుడు :** సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు చెప్పాలి.

**ప్రశ్నలు :** ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే వారు పెద్దలను పైన ఇవ్వబడిన ప్రశ్నలు కూడా అడగవచ్చు.

**కంఠత వాక్యం :** 1 పేతురు 5:5 "చిన్నలారా, మీరు పెద్దలకు లోబడి యుండండి. మీరందరు ఎదుటివాని యెడల దీనమనస్సు అను వస్త్రము ధరించుకొని మిమ్మును అలంకరించుకొనుడి. దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును".

మనం వినయంతో ప్రజలకు సేవచేయగలిగిన మార్గలేవి అని **అడగండి.** పిల్లలు ఉదహరణలు చెప్పేలా చూడండి.



**వివరణ :** పాపాత్మురాలైన ఒక స్త్రీ కన్నీళ్ళతో ఆయన పాదాలు కడిగి, తలవెంట్రుకలతో తుడవడానికి యేసు అనుమతించాడు. ఈ సంఘటన ఎవరి ఇంట్లో జరిగిందో అతడు ఒక మతాచారుడు కాబట్టి ఆమెనలా చేయనిచ్చినందుకు అతడు యేసును గద్దించాడు. అప్పుడు యేసు ఎవరి పాపాలైతే విస్తారంగా క్షమించబడ్డాయో వారు విస్తారంగా ప్రేమిస్తారని బదులులిచ్చి ఆమె పాపాలు క్షమించాడు (లూకా 7:37–48).



పాదాలపటం గీయండి పిల్లలు ఆరాధన సమయంలో తను పటాలను పెద్దలకు చూపించి మనం వినయంతో తగ్గింపుతో ఒకరికొకరం ఎలా సేవచేసుకోవాలో ఈ పాదాలు వివరిస్తాయి అని చెప్పాలి. యేసు తన శిష్యుల పాదాలుకడిగి పరిచర్య చేసినట్టుగా మనమూ చేయాలని వివరించండి.

**కవిత :** నలుగురు పిల్లలు ఫిలిప్పీ 2:3–8 వచనాలను ఒక్కొక్కరు ఒక వచనం చొప్పున కంఠత చెప్పాలి.

“కక్షచేతనైనను వృథాతిశయము చేతనైనను ఏమియు చేయక, వినయమైన మనస్సుగలవారై యొకనినొకడు తనకంటె యోగ్యుడని యెంచుచు!

మిలో ప్రతివాడును తన సొంతకార్యములను మాత్రమేగాక యితరుల కార్యములను కూడ చూడవలెను!

క్రీస్తు యేసుకు కలిగిన యీ మనస్సు మిరును కలిగియుండుడి!

ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదుగాని!

మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్నుతానే రిక్తునిగా చేసికొనెను.

మరియు ఆయన అకారమందు మనుష్యుడుగా కనబడి మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపినవాడై తన్నుతాను తగ్గించుకొనెను.”

**ప్రార్థన :** యేసూ నీవే మా ప్రభువువు మరియు బోధకుడవు. నీవు ఇతరులకు వినయంతో సేవచేసినందుకు నిన్ను స్తుతిస్తున్నాము. నీ మాదిరిని అనుసరించడానికి సహాయం చేయి. ఇతరులకు సేవచేసేలా తోడ్పడు.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net